

Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / శుక్రవారం 16 అక్టోబర్ 2026



#SDT19 ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్

ఈ నెలలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం

సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ విలక్షణమైన కథలను ఎంచుకుంటూ తన నటనలోని విభిన్న కోణాలను ఆవిష్కరిస్తున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా సాయి దుర్గ తేజ్ తదుపరి ప్రతిష్టాత్మక చిత్రం చూణు19ను అధికారికంగా ప్రకటించారు.

బ్లాక్‌బస్టర్ చిత్రాల నిర్మాత అనిల్ సుంకర ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మక ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మించనున్నారు. 'బాహుబలి' సహా పలు ప్రముఖ చిత్రాల్లో నటుడిగా గుర్తింపు తెచ్చుకున్న తేజ కాకుమాను, ఆ తర్వాత పాపులర్ వెబ్ సిరీస్ 'సేవ్ ది టైగర్స్'తో దర్శకుడిగా తన ప్రతిభను చాటుకున్నారు. ఇప్పుడు #SDT19తో ఫీచర్ ఫిల్మ్ దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు.

'గరివిడి లక్ష్మి' థియేటర్‌లో

ఒక మ్యూజికల్ కాన్సర్ట్ చూస్తున్నట్టుగా ఉంటుంది


భారీ స్థాయి సినిమాలతో అలరించే పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కి చెందిన లెజెండరీ జానపద గాయని గరివిడి లక్ష్మి కథని ప్రేక్షకులు ముందుకు తీసుకొస్తుంది. గరివిడి లక్ష్మి పాత్రలో ఆనంది నటిస్తున్నారు. గౌరి నాయుడు జమ్ము ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. టీజీ విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్న 'గరివిడి లక్ష్మి' ఓ పాటతో వేలాది హృదయాల్లో నిలిచిపోయిన లెజెండరీ జానపద గాయని జీవితాన్ని రిక్రియేట్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. అక్టోబర్ 17న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే నిర్వహించిన ప్రీమియర్స్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ సందర్భంగా గ్రాండ్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హీరో తేజ సజ్జా ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



"రణబాలి" సినిమాలోని జయమ్మ పాత్ర స్ఫూర్తితో

400 కుటుంబాలకు 3 నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులు అందించిన హీరోయిన్ రశ్మిక

ఏడాది పాటు ఈ సేవా కార్యక్రమం కొనసాగిస్తానని వెల్లడించిన రశ్మిక, రశ్మికను చూసి గర్వపడుతున్నానని స్పందించిన విజయ్ దేవరకొండ




సేవా కార్యక్రమాలతో తన గొప్ప మనసు చాటుకుంటున్నారు హీరోయిన్ రశ్మిక మందన్న. తన కొత్త సినిమా రణబాలిలో జయమ్మ పాత్ర స్ఫూర్తిగా రశ్మిక అన్నపూర్ణ అనే సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సేవా కార్యక్రమంలో భాగంగా 8 వివిధ ప్రాంతాలకు చెందిన 400 కుటుంబాలకు 3 నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులు అందించారు. ఏడాది పాటు ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తానని ఆమె వెల్లడించారు. రశ్మిక చేపట్టిన అన్నపూర్ణ ప్రాజెక్ట్ పట్ల విజయ్ దేవరకొండ సంతోషాన్ని వ్యక్తం చేశారు. రశ్మికను చూస్తుంటే గర్వంగా ఉందంటూ స్పందించారు. మరోవైపు నెటిజన్స్ పెద్ద సంఖ్యలో రశ్మిక సేవా కార్యక్రమాన్ని అప్రిషియేట్ చేస్తున్నారు.

డ్యూ డేట్‌లో

పవర్‌ఫుల్ లాయర్ పాత్రలో సునీల్

లోమేష్ పుడిపెద్ది హీరోగా, జయశ్రీ హీరోయిన్‌గా, ప్రణీత పట్నాయక్, విజ్ఞానిలు ముఖ్యపాత్రల్లో రూపొందుతున్న చిత్రం 'డ్యూ డేట్' వరిష్ స్టూడియోస్ పతాకంపై పవన్ తరిగోపుల, ఏలూరు శ్రీను నిర్మాతలుగా ఆనంద్.కె. దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం ఇటీవల ఘనంగా పూజా కార్యక్రమాలు జరుపుకున్న సంగతి తెలిసిందే. కాగా ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ గత కొన్ని రోజులుగా హైదరాబాద్‌లో ఏకధాటిగా జరుగుతోంది. ఈ షెడ్యూల్‌లో పలు కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. కాగా ఇటీవల కమెడియన్ కృష్ణభగవాన్ 'డ్యూ డేట్' షూటింగ్‌లో జాయిన్ అయిన సంగతి తెలిసిందే. చాలా కాలం విరామం తరువాత కృష్ణ భగవాన్ ఈ చిత్రంలో ఓ మంచి పాత్రను పోషిస్తున్నాడు. .





Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / శుక్రవారం 16 అక్టోబర్ 2026

SUDARSHANAM
PRODUCTIONS

ఈ చిత్రం చూసిన ప్రతి మహిళకి
థియేటర్ వద్ద చీర బహుమతి ఇవ్వబడును.

IN CINEMAS
OCTOBER
24

DR. LION SAI VENKAT IN & AS

జయహో రామానుజ
JAYAHO RAMANUJA
వైష్ణవ జనోద్ధర నాయకా...

STORY - SCREENPLAY & DIRECTION
DR. LION SAI VENKAT

PRODUCERS
SAIPRASANNA - PRAVALIKA



Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / శుక్రవారం 16 అక్టోబర్ 2026

ఘనంగా "జయహో రామానుజ" సినిమా ట్రైలర్ లాంఛ్ ఈవెంట్

ఈ నెల 24న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న మూవీ



లయన్ డా. సాయి వెంకట్ నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న సినిమా "జయహో రామానుజ". ఈ చిత్రాన్ని సుదర్శనం ప్రొడక్షన్స్ లో సాయిప్రసన్న, ప్రవల్లిక నిర్మిస్తున్నారు. అమెరికా నటి జో శర్మ హీరోయిన్ గా నటిస్తుండగా..సుమన్, ప్రవల్లిక ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ నెల 24న "జయహో రామానుజ" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు ఈ చిత్ర ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

హీరో, డైరెక్టర్ లయన్ సాయి వెంకట్ మాట్లాడుతూ – సినిమా ఇండస్ట్రీలో పాతికేళ్ల ప్రయాణం నాది. మా మొదటి సినిమా హీరో సుమన్ గారు. ఆయన ఇప్పటికీ అలుపెరుగక సినీ ప్రయాణం చేస్తున్నారు. "జయహో రామానుజ" చిత్రంలో మంచి క్యారెక్టర్ చేశారు. ఆధ్యాత్మిక విప్లవకారుడు రామానుజాచార్యుల జీవిత కథతో ఈ సినిమాను ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి రూపొందించాం. గొప్ప సినిమాలను ప్రజలు తండోపతండాలుగా థియేటర్స్ కు వెళ్లి చూస్తుంటారు. మా సినిమాకు కూడా అలాంటి ఆదరణే దక్కుతుందని నమ్ముతున్నాం. ఈ సినిమాను డబ్బుల కోసం రూపొందించలేదు. రామానుజాచార్యుల వారి గొప్ప కథను ఈ తరం వారికి చూపించాలని ప్రయత్నించాం. టెక్నికల్ గా మంచి క్వాలిటీతో మా సినిమా ప్రేక్షకుల ముందుకు ఈ నెల 24న తీసుకొస్తున్నాం అన్నారు.



నటి, ప్రొడ్యూసర్ ప్రవల్లిక మాట్లాడుతూ – "జయహో రామానుజ" సినిమాను నిర్మించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా. అందుకు మా నాన్న గారికి థ్యాంక్స్ చెబుతున్నా. ఈ సినిమాలో నిర్మాణ బాధ్యతల వహిస్తూనే పాటు కృష్ణుడు, నారదుడు, రఘునాథస్వామి పాత్రల్లో నటించాను. ఈ తరం ప్రేక్షకులకు రామానుజాచార్యుల వారి గొప్పదనం తెలియాలి. ఆయన జీవితం నుంచి మనం నేర్చుకోవాల్సింది ఎంతో ఉందని నమ్మి ఈ సినిమాను నిర్మించాం అన్నారు.

నటుడు సుమన్ మాట్లాడుతూ – ఈ సినిమా గురించి సాయి వెంకట్ గారు చెప్పినప్పుడు చాలా కష్టంతో కూడుకున్న మూవీ కదా అన్నాను. ఆయన మేము ఈ సినిమాను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఆయన చాలా కన్విక్షన్ తో ఈ సినిమాను రూపొందించారు. ఈ సినిమాలో మంచి క్యారెక్టర్ చేసే అవకాశం దక్కింది. మన దేశంలో ఎన్నో మతాలు, కులాలు, వర్గాలు ఉన్నాయి. అయినా మనమంతా కలిసే ఉంటున్నాం. ఈ భావనకు మొదట కృషి చేసింది రామానుజాచార్యులవారు. మనమంతా ఒక్కటే అని ఆయన చెప్పిన గొప్ప మాటలు మనల్ని ఇప్పటికీ ఐక్యంగా నడిపిస్తున్నాయి. ఈ సినిమా మీ ఫ్యామిలీతో కలిసి సంతోషంగా చూడండి. రామానుజాచార్యులవారి గొప్పదనం తెలుసుకోండి అన్నారు.

నటీనటులు – లయన్ సాయి వెంకట్, జో శర్మ, సుమన్, ప్రవల్లిక అశ్వాపురం వేణుమాధవ్, అప్పం పద్మ, తదితరులు

టెక్నికల్ టీమ్

ప్రెజెంట్స్ : సుదర్శనం హేమలత

బ్యానర్ : సుదర్శనం ప్రొడక్షన్స్

స్టోరీ, స్క్రీన్ ప్లే, డైరెక్షన్ : లయన్ సాయి వెంకట్

నిర్మాతలు : సుదర్శనం సాయి ప్రసన్న, సుదర్శనం ప్రవల్లిక

పి.ఆర్.ఓ : చందు రమేష్